# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 15-02-2022

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-02-15 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2022-02-16 | 2022-02-17 | 2022-02-18 | 2022-02-19 | 2022-02-20 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 30.6 | 30.8 | 31.0 | 31.2 | 31.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 18.5 | 18.7 | 19.0 | 19.1 | 19.3 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 85 | 88 | 86 | 84 | 87 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 58 | 56 | 55 | 57 | 54 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.0 | 5.0 | 5.0 | 5.0 | 5.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 90 | 100 | 90 | 100 | 100 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 6 | 7 | 3 | 6 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 30-31 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 18-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం మామిడిలో రసం పీల్చు పురుగులు ఆశించేందుకు అనువుగా వుంది. నివారణగా అసిఫేట్ 1.5 గ్రా. / లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున అన్ని పంటలలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా థయోమిథాక్సాం @ 0.2 గ్రా. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగలో పొగాకు లద్దెపురుగు అక్కడక్కడ తొలిదశ లార్వాలు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్2.5 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ఎదిగిన లార్వాల నివారణకు లార్విన్ 1 గ్రా (లేక) ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.2 గ్రా./ లీ.నీటికి కలిపి ఎకరానికి పిచికారి చేయాలి. • ప్రస్తుతం వేరుశనగలో పేను బంక ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా డైమిథోయేట్ 2 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుత వాతావరణం పిలక దశలో వున్న వరిలో అక్కడక్కడా ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బండిజెం 3 జి. గుళికలు ఎకరాకు 10 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి |
| నువ్వులు | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు నువ్వులలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ @ 1.6 మి.లీ. (లేదా) ఎసిఫేట్ 1.5 గ్రా. /లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| సూర్యకాంతిపువ్వు | ప్రస్తుతం ప్రొద్దుతిరుగుడులో పొగాకు లద్దెపురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్2.5 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడిలో దీపపు పురుగులు మరియు రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా డైమిథోయేట్ 2 మి.లీ. (లేక) ఫిప్రోనిల్ 2 మి.లీ./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |
| మిరప | ప్రస్తుతం మిరపలో తామర పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉన్నది. నివారణగా డైఫెంతియోరాన్ 1.5 గ్రా. (లేక) సయాంట్రానిలిప్రోల్ 1.2 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోటా పంటలో ఆకు మాడు తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా డైమిథోమార్ఫ్ 1.5 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |